# ధర్మసందేహం

## ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

దుర్యోధనుడు స్వర్గలోకంలో బంగారు సింహాసనం మీద కూర్చుని అప్పుడే ఉదయించిన సూర్యదేవుని వలె కలకలా నవ్వుతున్నాడు! సమస్తరాజభోగాలు అనుభవిస్తున్నాడు. అత్యంత సౌందర్యవతులైన అంగనా మణులు చుట్టూజేరి అతని కనుసన్నలలో మెలుగుతూ ఎన్నెన్నో విధాల పరిచర్యలు చేస్తున్నారు!

అతని భోగభాగ్యాలు, ఆనందము చూచి ధర్మరాజు అసూయతో కుమిలి పోయాడు. ఇదేమిటి ధర్మ వైపరీత్యం! అని ఎంతో ఆశ్చర్యపోయాడు.

స్వర్గలోకంలో ప్రవేశించి నప్పటినించీ ధర్మరాజు ఏ విషయమైనా స్థిమితపడలేదు. అతని కెప్పుడు తన సహోదర బంధుమిత్రాదులను గురించిన చింతే! వారంతా ఏమైపోయారో! మరణించిన తరవాత ఏ విధంగా ఉన్నారో! ఏ విధంగా సుఖదుఃఖాలనుభవిస్తున్నారో! తన సోదరులు, ద్రౌపదీదేవి మొదలయిన వారంతా ఎలాంటి పుణ్యలోకాలకు వెళ్ళిపోయారో! అతనికా సందేహాలేవీ తీరలేదు. వారందరినీ ఒక్కమారు కళ్ళారాచూచి, ఆనందించవలెనని అతడెంతైనా తహతహలాడి పోయాడు! వెంటనే వినయంగా దేవేంద్రుని కావిషయం విన్నవించుకొన్నాడు. దేవేంద్రుడు అది విని ఒక దేవదూతను పిలిపించి ధర్మపుత్రునికి క్రమక్రమంగా బంధుమిత్రులందరినీ చూపించవలసిందని ఆజ్ఞాపించాడు.

దేవలోకంలో ప్రవేశించినవారెన్నడు అలాంటివరం కోరుకోలేదు. అందుచేత నారదుడు మొదలైన దేవలోక మునీశ్వరులు ధర్మరాజు సహోదర జిజ్ఞాసకెంతో ఆశ్చర్యపోయారు. ఆ విషయం తెలుసుకోవాలనే కుతూహలంతో నారదాదులు కూడా ధర్మదేవునితో కలిసి బయలుదేరారు.

వారందరికీ మొట్టమొదటగా దుర్యోధనుడే ప్రత్యక్షమైనాడు. అతని భాగ్యభోగాలు ఆనందము చూచిన పిమ్మట ధర్మరాజిక ఓరిమివహించలేకపోయాడు:

"ఇతడు మహాపాపాత్ముడు! సాధ్వి అయిన ద్రౌపదిదేవిని అవమానించిన నీచుడు! ఇతని మూలకంగా కౌరవవంశం అంతా నామరూపాలు లేకుండా నశించిపోయింది! ఇలాంటివాడీవిధంగా స్వర్గంలో భాగ్యభోగాలనుభవిస్తూ సుఖిస్తున్నాడా? ఇదేమిటి ధర్మవైపరీత్యం? ఛీ! నాకితని ముఖం చూడడానికిక మనస్కరించడంలేదు!

"నన్ను వెంటనే ద్రౌపదీదేవి నా సహోదరులు ఉన్నచోటికి తీసుకువెళ్ళండి!" అని అక్కడ నిలిచిన దేవమునీశ్వరుల నందరినీ ప్రార్థించాడు. అది విని నారదుడొక్క నవ్వు నవ్వాడు:

"ధర్మరాజా! క్షాత్రధర్మం ప్రకారం దుర్యోధనుడు యుద్ధభూమిలో ప్రాణాలు విడిచి వెంటనే వీరస్వర్గం చూరగొన్నాడు. అందుచేతనే పుణ్యాత్ములంతా ఇతని నీవిధంగా గౌరవిస్తున్నారు. దుర్యోధనుడు పూర్వమెప్పుడో చేసిన పాపకార్యాలన్నీ ఇక్కడ పరామర్శించటం న్యాయం కాదు. ఇది స్వర్గ భూమి. ఇక్కడ అసూయ, ద్వేషము, మొదలైనవన్నీ విడిచిపెట్టివెయ్యాలి. అవన్నీ విడిచివేసి వెంటనే సర్వ సమభావం పొందవలసిందని వేడుకొంటున్నాను"

నారద మహాముని ఆవిధంగా ప్రార్థించినా ధర్మరాజు హృదయానికి శాంతికలగలేదు:

"ఇన్ని మహాపాపకృత్యాలు చేసినా ఈ మానవాధముడీవిధంగా సౌఖ్యాలనుభవిస్తాడా? ఇదేమి ధర్మం?... పోనీ! ఇదెలాగపోతే నాకేమి? ద్రౌపదీదేవిని, నా సోదరులను ఒక్కమారు కళ్ళారా చూడాలని కోరుతున్నాను. వెంటనే నాకు వారందరినీ చూపించండి!

"పాపం! కర్ణుని కెంతో అన్యాయం చేశాను! అతడేమైపోయాడు! ఇక మిగిలిన నా సహోదరులందరు ఏమైపోయారు! త్వరగా నన్ను వారున్నచోటికి తీసుకు వెళ్ళండి!"

అని ధర్మరాజు ఋషులందరినీ ప్రార్థించాడు. అతని ఆవేదనచూచి వారెంతో విచారించారు. ధర్మరాజును భీమాదులున్న ప్రదేశానికి తీసుకుపోవలసిందని దేవదూతకాజ్ఞాపించారు. దేవదూత వెంటరాగా ధర్మరాజు ప్రదేశానికి ప్రయాణమైనాడు.

అలాగ కొంతదూరం సాగిపోయేసరికి వారి మార్గం బాగా ఇరుకైపోయింది. కాళ్ళనిండా సూదులవంటి ముళ్ళు గుచ్చుకొన్నాయి. ఎటుచూసినా కుళ్ళిపోయిన పేగుల పోగులే! ఆ ఇరుకుదారికిరువైపులా ఎముకలు గుట్టలు గుట్టలుగా పడివున్నాయి. వాటిపక్కనే రక్తమాంసాలు చిన్న చిన్న కాలవలు కట్టి ప్రవహిస్తున్నాయి

క్రమక్రమంగా ఇంకా కొంచెందూరం వెళ్ళేసరికి అంతా అంధకార బంధురమైపోయింది. ఇనపముక్కుల కాకులు భయంకరంగా అరవడం మొదలుపెట్టాయి. దోమలు ఈగలు జుమ్ముమని ముసురుకొన్నాయి. ఇంకా నడిచినకొద్దీ కుళ్ళిన రక్తమాంసాదుల దుర్గంధాలతో ముక్కులు బద్దలైపోయాయి. వారికెదురుగుండా శైత

---

నిర్ణయమైంది. ఇందులో ప్రధాన సైన్యానికి గాంగులను అరికట్టే పనిని మహారాజు అప్పగించారు. దానికి తానే నాయకత్వం వహిస్తామన్నారు. ఇంకో భాగానికి కలి విష్ణువును నాయకుణ్ణి చేశారు. మూడో భాగం ఏర్పడ్డప్పుడు దానికి హైహయ రుద్రుడు నాయకుడు కావాలని సభలో పెద్దలు సూచించారు. మహారాజు అందుకు ఆమోదించి, అందాకా విష్ణువుకు అండగా రుద్రుణ్ణి నియమించారు మహారాజు ఈ నిర్ణయాలతో సభ ఆనందాతిరేకం చేత వివశమైంది.

(మిగతా వచ్చేవారం)



**ఈ ఆదర్శమైన క్రీమ్ వాడి అందముగ కనపడండి**


ఇది మీ చర్మమును మృదువుగా, అందముగా ఉండేలా చేయును ...లోపములను కనపడనీయక నిష్కళంకముగ ఉంచును

కల్లని, మందువలెనున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడి మీరు ఎల్లప్పుడూ మనోహరముగ ఉండండి.

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ రోజూ ఉదయము పైపైన రాసుకోండి. కొన్ని సెకండ్లలోనే అది మాయమవుతుంది... కాని అది ఆశ్చర్యకరముగ చర్మమును నిష్కళంకముగా చేస్తుంది! మీ ముఖము ఎంతో సహజముగ మృదువుగా ఉండుట మీరు చూస్తారు.

ముఖముమీద పౌడరు అంటుకుని ఉంటుంది!

మీరు పౌడరు రాసుకునేటప్పుడు లేక మేకప్ చేసుకునే ముందు ప్రతి సారి జిడ్డులేని పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పైపైన రాసుకోండి. అది మీ చర్మమును ఏకరీతిగా మృదువుగా చేస్తుంది. రోజంతా మనోహరముగ ఉండుటకు మంచువలెనున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడండి!




**పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్**

సౌందర్యమును గురించిన పుస్తకము ఉచితము! Lovelier with Pond's అనే సౌందర్యమును గురించిన మా ఇంగ్లీషు పుస్తకము కావాలని వ్రాయండి. మీ సహజ సౌందర్యమును ఎలా వృద్ధి చేసుకోవాలనే దానిమీద దీనిలో ఎన్నో నిపుణమైన సలహాలున్నాయి. ఈ అడ్రసుకు వ్రాయండి: జి.పి.ఓ. బాక్స్ నెం. 1812, బొంబాయి 1.


# ధర్మ సందేహం

రణనది ప్రత్యక్షమైంది! ఆ నదీతీరంలోని ప్రాణులనేకవిధాల యమయాతన లనుభవిస్తూ హాహాకారాలు చేస్తున్నారు. ధర్మపుత్రునికిక అడుగు పడలేదు. ఉద్విగ్న హృదయంతో ఒకసారి దేవదూతవైపు చూచాడు:

"అయ్యా! మనం ఇంకా ఎంతదూరం సాగిపోవాలి? ఇది దేవలోకమేనా?"

"రాజా! ఇది దేవలోక ప్రాంతమే! ఇంకొక నాలుగడుగులు సాగిపోతే మన గమ్యస్థానం చేరుకుంటున్నాము."

అని ఇంకొక నాలుగడుగులదూరం నడిచి రావలసిందని ప్రార్థించాడు దేవదూత. ధర్మరాజిక ముందుకు సాగలేక వెనువెంటనే వెనక్కి మళ్ళిపోవాలని నిశ్చయించి వెనకడుగు వేశాడు. అంతలో దారుణమైన కరుణాక్రందనాలు వినిపించాయి:

"ధర్మాత్మా! నీ శరీర వాయుపరిమళం సోకగానే మా యాతనలన్నీ పటాపంచలయిపోతున్నాయి. ఒక్క క్షణకాలం అక్కడే నిలబడు! వెళ్ళిపోకు! వెళ్ళిపోకు! ఒక్క క్షణం నిలబడు!"

ఆ దారుణాక్రందన ధ్వనులు వినగానే ధర్మరాజు హృదయం నీరైపోయింది. "పాపం! ఆ దౌర్భాగ్యులెవరో ఎలాంటి యమయాతన అనుభవిస్తున్నారో!" అని ఆతురతతో విచారించాడు. తిరిగి వెనక్కి నాలుగడుగులు వేశాడు. అతని కెదురుగా నీడలవలె కదిలిపోతూ యమయాతన లనుభవిస్తున్న జీవులెందరో ప్రత్యక్షమైనారు!

౨

వారిలో అయిదారుగు రతని సమీపానికి వచ్చి నిలుచున్నారు. ధర్మరాజు కారుచీకటిలో వారి ఆకారాలు స్పష్టంగా గుర్తుపట్టలేకపోయాడు. కాని వారి కంఠరిని ఎక్కడో చూచినట్లే ఉంది! ఎవరువారు?

"మీరంతా ఎవరు?" అన్నాడు ధర్మరాజెంతో ఆత్రంగా. ఆ చీకటిలో నిలుచున్న వారంతా ఒక్కసారిగా అతనికి తమ తమ నామధేయాలు వినిపించారు!"

"నా పేరు భీమసేనుడు."

"నా పేరర్జునుడు."

"నేను నకులుణ్ణి! నన్ను గుర్తుపట్టలేరా?"

"నేను సహదేవుణ్ణి!"

"నేను ద్రౌపదిని!"

అని ఆ అయిదుగురే కాక ఇంకా కొంతమంది పాండవకుమారులు ఎంతో జాలిగా

తమ తమ నామధేయాలు, యమయాతనలు తెలియజేశారు!

అదంతా ఏదైనా పీడకలా? లేక మహా భీషణమైన మహేంద్రజాలమా? అని ధర్మరాజు ఒకటి రెండు క్షణాలెంతో మథన పడ్డాడు. కాని అది పీడకలా కాదు. మహేంద్రజాలము కాదు. భీమార్జున నకుల సహదేవులు, ద్రౌపది అతని కెదురుగా విస్పష్టంగా కనిపిస్తున్నారు. దుర్భరమైన యమయాతన లనుభవిస్తున్నారు!

వారు పడే యమయాతనలు చూడగానే ధర్మరాజు నిలువునా నీరైపోయాడు:

"అయ్యో! ద్రౌపదీదేవి, నా సహోదరులు అంతా మహా ధర్మాత్ములే! ఎప్పుడూ ఏ ప్రాణికీ అపకారం చెయ్యలేదే! బ్రతికి ఉన్నంతకాలము ప్రపంచంలో మహాత్ములనీ, దయాస్వరూపులనీ పేరు పడ్డారే? వీరందరికీ ఇంతటి దారుణ యమయాతన లెలాగ సంప్రాప్తమైనాయి! ప్రపంచంలో ధర్మాచరణం అంతా కేవలం బూడిదలోపోసిన పన్నీరేనా? మహర్షులు చేసిన ధర్మబోధలన్నీ కేవలం అసత్యాలేనా?


"ఆ మహాపాపి దుర్యోధనుడు ఒక్కనాడు ఒక్క సత్కర్మ చెయ్యలేదే! స్వర్గభోగాలన్నీ అతనికే సంప్రాప్తించాలా? ఈగకాలంతైనా పాపం చెయ్యని నా సహోదరులు, ద్రౌపదీదేవీ ఈవిధంగా దారుణమైన యమయాతనలలోపడి మగ్గిపోవాలా? ఇదెక్కడి ధర్మం?"

అని ధర్మరాజ నేకవిధాలుగా విచారించాడు. ఆ సమయంలో ధర్మరాజంతవానికి ధర్మకార్యాలను గురించీ, ఆ ధర్మకార్యాల సుకృతి ఫలితాలనుగురించీ ఒక పెద్ద ధర్మసందేహం బయలుదేరింది.

ఆవిధంగా అన్యాయంగా అమరలోకవాసుల కందరికీ పుణ్యఫలితాలందిస్తున్న మహేంద్రుడంటే అతని హృదయంలో పట్టరాని ఈసడింపు, క్రోధావేశము బయలుదేరాయి! అతనికిక ఆ స్వర్గలోకం అంటేనే అసహ్యం వేసింది!

వెనువెంటనే తన సహోదరులందరి మధ్యకీ వెళ్ళిపోయి వారిపక్కనే నిలబడిపోయాడు. దూర దూరంగా అతనికి కర్ణుడు, ద్రుపదుడు, ఉపపాండవులు మొదలైన ఆప్తుల కరుణాక్రందనాలు వినిపించాయి మళ్ళీ అతనిహృదయంలో మహేంద్రుడంటే పట్టరాని కోపావేశం బయలుదేరింది. పక్కనే నిలబడిఉన్న దేవదూతకేసి చూచాడు:

"అయ్యా నీవింక మహేంద్రుని దగ్గిరకు వెళ్ళిపో. నేనింక నీతో తిరిగి వచ్చేదిలేదు! యమయాతన లనుభవిస్తున్న నా సహోదరులతోనే కలిసి మెలిసి ఉంటాను. నాకు



ఆంధ్రుల ప్రధాన పుణ్యక్షేత్రాలలో ఒకమైన తిరుపతిలో స్వామి పుష్కరిణి.

వారున్నదే స్వర్గలోకం! వారు లేనిదే నరక లోకం!"

అంతటి దృఢనిశ్చయంతో చెప్పిన ఆమాటలు విని దేవదూత తెల్లబోయాడు. కాని గత్యంతరంలేక వెంటనే దేవేంద్రుని సన్నిధికి వెళ్ళిపోయాడు.

ధర్మరాజక్కడే అలాగ నిలిచిపోగానే ఆప్రాంతంలో దురంత యాతనలనుభవిస్తున్న ప్రాణులందరి యాతనలు క్రమ క్రమంగా తగ్గిపోయాయి. అక్కడ అలముకొన్న కారు చీకట్లన్నీ క్రమక్రమంగా మంచు విడిపోయినట్లు విడిపోయాయి.

తెలని వెలుగులా ప్రాంతంలో అంతటా వ్యాపించాయి ధర్మపుత్రుని కెదురుగా నిలబడి యమయాతనలను భవిస్తున్న పాండవులు ద్రౌపదీదేవి, పాండవ కుమారులు మొదలైన వారంతా క్రమ క్రమంగా అదృశ్యులైనారు. అక్కడ కనిపించిన వైతరణి మొదలయినవి కూడా వారితోబాటు అదృశ్యమైపోయాయి.

ధర్మరాజాద్భుతం చూచి ఆశ్చర్యపోయాడు. అంతలోనే దేవేంద్రుడు ధర్మదేవతతో కలిసి అక్కడికి విచ్చేశాడు. ఇంకా సిద్ధులు, సాధ్యులు గంధర్వులు మొదలైన అమరలోకవాసులు కూడా అక్కడికివచ్చి ధర్మరాజు ధార్మికబుద్ధి కెంతో ఆశ్చర్యపోతూ నిలుచున్నారు.

# నాగార్జున సాగరం

సి. నారాయణ రెడ్డి

అదిగో కృష్ణమ్మ న
వ్యాప్సరోంగన భంగి
నడయాడె నాంధ్ర భూ
నందనోద్యానమున
అల్లదిగో కృష్ణ వే
ణమ్మ విద్రావ రూ
పముదాల్చినట్టి జా
ద్ధమువోలె కదలాడె
ఆమె ఒకసారి మన
సార పొంగిన చాలు

ఈనాడు క్రుంగి పో
యిన శాతవాహనుల
వైభవోన్నతి మిన్ను
వాక తరగలదాకు!
ఆమె ఒకమారు నో
రార పల్కిన చాలు
పదివేల కిన్నరులు
పదివేల కిన్నరులు
హృదయ తంత్రికల మ్రో
యించినటులనిపించు!

# ధర్మ సందేహం

3

దేవేంద్రాదు లక్కడికి వచ్చినా ధర్మరాజింకా తన బంధుమిత్రులను గురించి కించపడుతూనే ఉన్నాడు. దేవేంద్రుడెంతో గౌరవాదరాలతో అతని సన్నిధికి వచ్చాడు:

"ధర్మరాజా! ఈ దేవతలందరు నీవిక్కడ ఉన్నావని తెలిసి నీ సందర్శనార్థమై ఇక్కడికి విచ్చేశారు. వారందరు నిన్ను తిరిగి సగౌరవంగా స్వర్గలోకానికి తీసుకువెళ్ళవలెనని అభిలషిస్తున్నారు."

అయినా ధర్మరాజా ప్రార్థనకు ప్రత్యుత్తరం ఇవ్వలేదు. సహోదరుల యాతనలను గురించిన జిజ్ఞాస అతనినింకా అలాగే వేధిస్తూ ఉంది. అధిగ్రహించి మహేంద్రుడొక్క చిరునవ్వు నవ్వాడు:

"ధర్మమూర్తీ! నీవు నీ సహోదర బంధుమిత్రులనుగురించి కించపడుతున్నావేమో! వారంతా అప్పుడే దేవస్వరూపాలు ధరించి


FPY 24-TEL

'నా గొంతుక బాగా
పుండు పడినందున
నేనుమ్రింగలేక పోయాను'

'కాని పెప్స్

ఉపశమనం కలిగించి
పుండును మాన్పినవి



పెప్స్ బిళ్లలు గొంతు, రొమ్ము బాధోపశమన. నివారక సారములు కలవి, మీరు పెప్సును చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతిగాంచినవి. పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింప చేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయెంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.



PEPS

పెప్స్ గొంతు, రొమ్ము బిళ్లలు
మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజంట్లు: మెసర్సు బాచా & కో., పార్కుటౌన్, మద్రాసు-3.




# అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIAB-TES) అంటారు ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోజుకారోజు మృత్యువుకు అన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దుర్బలము మొదలైనవి. వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనకువేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజుననే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పథ్యంలేదు ఇన్జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A P)
P. O. Box No. 587, Calcutta.



హైదరాబాదులో పళ్ళమార్కెట్

స్వర్గలోకంలో జాజ్వల్యమానంగా వెలిగి పోతున్నారు!"

ఆ శుభవార్త వినగానే ధర్మరాజు ముఖంలో ఆశ్చర్యానందం లొక్కమారుగా తాండవించాయి:

"ధర్మరాజా! ప్రపంచంలో కేవలం పుణ్యాత్ములుగాని, కేవలం పాపాత్ములు గాని చాలా చాలా అరుదుగా ఉంటారు. పుణ్యపాపాలు రెండు రెండు వెలుగు నీడల వంటివి. ఇవిరెండు ఒకదానినొకటి అంటి పెట్టుకునే ఉంటాయి. అత్యధికంగా పుణ్యము, అత్యల్పంగా పాపము చేసినవారు ముందుగా తమ అత్యల్ప పాప ఫలితం అనుభవించి, పిమ్మట స్వర్గలోకానికి తరలి పోతారు.

అత్యధికంగా పాపకార్యాలు చేసి అత్యల్పంగా పుణ్యకార్యాలు చేసినవారు ముందుగా తమపుణ్యఫలితంఅనుభవించి పిమ్మట నరకలోకంలో యమయాతనలనుభవిస్తారు. నీ సహోదరులు, ద్రౌపది మొదలయిన వారు అత్యల్పమయిన తమ పాపఫలితం అనుభవించి వెనువెంటనే స్వర్గలోకానికి వెళ్ళి పోయారు.

దుర్యోధనుడు ముమ్మందుగా అత్యల్పమయిన తన పుణ్యఫలితంమాత్రమే అనుభవిస్తున్నాడు."

అది వినగానే ధర్మరాజు హృదయంలో బయలుదేరిన సందేహాలన్నీ పటాపంచలయి పోయాయి. అయితే ధర్మాత్ములయిన తన సోదరులు స్వల్పంగానయినా పాప కార్యాలు చేశారంటే అతని కేమాత్రము నమ్మకకలగలేదు. ఆ సందేహాంతీరక అలాగే వ్యాకులదృష్టితో దేవేంద్రునివైపు చూచాడు. అది గ్రహించి దేవేంద్రుడతని సందేహం తొలగించివేశాడు:

"నీ సందేహం నాకవగతమయింది. రాజులయినవారందరు నరకయాతన లనుభవించితీర వలసిందే! కనకనే ధర్మవేత్తలు 'రాజ్యాంతే నరకంధ్రువం' అని ప్రవచించారు. నీవు మహాధర్మాత్ముడవే! సందేహమేమీ లేదు. అయినా రాజ్యాధికారం చేపట్టినందువల్ల నీ వంటి ధర్మాత్మునికికూడా కొంచెం పాప ఫలితం తప్పలేదు. ఈ నరకయాతన లొక్కమారు కళ్ళారా చూచినంతోనే నీ పాపం అంతా పటాపంచలయిపోయింది."

ఆమాటలు విన్న తరవాత ధర్మరాజు హృదయంలో కలిగిన ఆశ్చర్యానికంతులేదు.

మళ్ళీ మహేంద్రుని వాణి గంభీరంగా అతని శ్రుతికుహరంలో ప్రతిధ్వనించింది:

"మహారాజా! స్వర్గారోహణ భాగ్యం కలిగినా మానవలోకసంస్కారాలింకా నీ హృదయానికి అలజడి కలిగిస్తూనే ఉన్నాయి. ఒక్కమారి అమరగంగానదిలో మునిగిరా! వెంటనే అమర్త్యభావంపొంది తేజోమయ మానవ శరీరాలతో ప్రకాశించే నీ బంధుమిత్రాదుల నందరినీ సందర్శించగలవు! అదిగో బంగారు పద్మాలతో కలకలలాడే ఆకాశగంగావాహిని! తరంగ హస్తాలెత్తి కన్నతల్లిలా నిన్ను తన సన్నిధి కాహ్వానిస్తున్నది!"

వెనువెంటనే ధర్మరాజు [illegible] గంగలో స్నానం చేసి అజరామరమైన దివ్యశరీరంతో స్వర్గలోకానికి తరలిపోయాడు.

★